# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 33 | పేజీలు: 5 | వెల: రూ.4/- | గురువారం 25 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

### మిగతావేవీ అత్యసవరంగా పరిగణించం: సుప్రీం కోర్టు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం)

అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు.

## తిరుమలలో అంగరంగ వైభవంగా

# బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు

**ధ్వజారోహణంతో ఘనంగా ప్రారంభమైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు**

**టీటీడీ ఛైర్మన్, ఈఓ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు**

**సకల దేవతలకు ఆహ్వానంగా గరుడ పతాకాన్ని ఎగురవేసిన అర్చకులు**

**తొలిరోజు పెద్దశేష వాహనంపై విహరించిన మలయప్ప స్వామి**

**భక్తులు ఎంతగానో ఎదురుచూసే గరుడ సేవ ఈనెల 28న**

**అక్టోబర్ 2న చక్రస్నానంతో ముగియనున్న ఉత్సవాలు**



తిరుమల సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం)

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు తిరుమలలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తిరుమల శ్రీవారికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం చంద్రబాబు దంపతులు, తనయుడు నారా లోకేష్ దంపతులు శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమల శ్రీవారికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం చంద్ర బాబు దంపతులు, నారా లోకేష్ దంపతులు శ్రీవారిని దర్శించుకు న్నారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా బుధవారం జరిగిన పెద్ద శేషవాహనసేవలో చంద్రబాబు కుటుంబసభ్యులు పాల్గొన్నారు. రాత్రి 7.30 గంటలకు సతీమణి భువనేశ్వరితో కలిసి బేడీ ఆంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకుని స్వామివారిని సీఎం చంద్రబాబు దంపతులు దర్శించుకున్నారు. అక్కడ నుంచి శ్రీవారి ఆలయానికి చేరుకుని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకుముందు, శ్రీవారి దర్శనార్థం తిరుమలకు చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు, మంత్రి నారా లోకేష్ దంపతులకు టీటీడీ అధికారులు ఘనస్వాగతం పలికారు. గాయత్రి నిలయం దగ్గర టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సీఎంకు స్వాగతం పలికారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ అశోక్ సింఘాల్ పర్యవేక్షణలో శుభ సూచికమని అర్చకులు వివరించారు.వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన ..మిగతా 2లో



## టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట

**గ్రూప్-1 అంశంపై సంచలన తీర్పు**

**సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే విధించిన హైకోర్టు**

**తదుపరి విచారణ వచ్చే నెల 15కు వాయిదా**

**గ్రూప్-1 విజేతలకు ఊరట**


**పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే**

**సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం**

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం)

గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ..మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్ల కొట్టివేత



### పిటిషనర్లపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం)

బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ప్రభుత్వం తెస్తున్న జీవోపై హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సరికాదని పిల్ దాఖలు కాగా... బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో కథనాల ఆధారంగా పిల్ ఎలా వేస్తారని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికల్లో వచ్చిన వార్తలను పరిగణలోకి తీసుకోలేమని స్పష్టం చేస్తూ.. రిజర్వేషన్ల అంశంపై దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వుల జారీ చేసింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఆదేశాలు ఇవ్వాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించితే స్థానిక సంస్థల్లో ఇతర వర్గాలకు అన్యాయం జరుగుతుందని పిటిషనర్లు పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇస్తే 50 శాతం దాటు-తుందని.. సుప్రీంకోర్టు తీర్పు, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 50 శాతం మించకూడదని పిటిషన్లు వేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ రెండు పిటిషన్లను కొట్టివేసింది.



బిహార్ ఎన్నికలతో

## మోదీ అవినీతి పాలన ముగింపు

**అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు**

**నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి**

**ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు**

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే**

2

## గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం

### ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం

### వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం.. గిగ్ వర్కర్లకు కేటీఆర్ భరోసా

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం)




గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు-

గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు-, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు- మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ-ఆర్ తెలిపారు. కేవలం ..మిగతా 2లో

## లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా డిమాండ్

**ఉద్రిక్తంగా మారిన ఆందోళన**

**పోలీస్ కాల్పుల్లో నలుగురు మృతి**



2

# లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా డిమాండ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం)



లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ లేహ్ నగరంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మృతి చెందారు. మరో 30 మందికి గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. అయితే, పోలీసులు జరిపిన కాల్పుల్లోనే నలుగురు యువకులు మృతిచెందారని, గాయపడిన వారి సంఖ్య ఎక్కువ ఉందని ఆందోళనకారులు ఆరోపించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదాతోపాటు- ఆరో షెడ్యూల్ పొడిగింపు డిమాండ్ చేస్తూ స్థానికంగా కొంతకాలంగా స్థానికంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సెప్టెంబర్ 10 నుంచి ఓ పదిహేను మంది ఆమరణ దీక్షకు దిగారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా మారడంతో సెప్టెంబర్ 23 సాయంత్రం వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో లద్దాఖ్ అపెక్స్ బాడీ యువజన విభాగం తాజా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే లేహ్ నగరంలో అనేక మంది వీధుల్లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. వీరిని చెదరగొట్టేందుకు వచ్చిన భద్రతా దళాలపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. స్థానిక భాజపా కార్యాలయానికి, పోలీసు వాహనాలకు నిప్పు పెట్టారు. ఒక్కసారిగా పరిస్థితులు హింసాత్మకంగా మారాయి. వీటిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన పోలీసులు ఫైరింగ్ చేశారు. అనంతరం లేహ్ జిల్లాలో నిషేధాజ్ఞలు విధించారు. లేహ్‌లో చోటు-చేసుకున్న హింసపై పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలు ఎలాంటి ఫలితాలు ఇవ్వకపోవడంతోనే యువత నిస్పృహ చెందారన్నారు. ఇవే తాజా ఘటనలకు దారితీశాయన్న ఆయన.. పలువురు యువకులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ కు రాష్ట్ర హోదా కల్పించాలనే డిమాండ్‌తో చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో పర్యావరణ ఉద్యమకారుడు సోనం వాంగ్‌చుక్ 15 రోజులుగా సాగిస్తున్న నిరాహార దీక్షను విరమించారు. రాష్ట్ర హోదా డిమాండ్ చేస్తూ లెహ్ నగరంలో పెద్ద ఎత్తున ఆందోళనకారులు బుధవారంనాడు రోడ్లపైకి వచ్చారు. పోలీసులతో ఘర్షణకు దిగడం, రాళ్లురువ్వడం, సీఆర్‌పీఎఫ్ వాహనంతో పాటు- బీజేపీ కార్యాలయానికి నిప్పుపెట్టడం వంటి హింసాత్మక చర్యలకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. ఈ నేపథ్యంలో ఉద్యమం హింసాత్మక రూపు దాల్చడంతో తన నిరాహార దీక్షను విరమిస్తున్నట్టు- సోనం వాంగ్‌చుగ్ ప్రకటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వీడియో పోస్ట్ చేశారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతోత్సవాల రాష్ట్ర కమిటీ కో చైర్మన్‌గా పెండ్యాల శ్రీధర్



బుద్వేల్, సెప్టెంబరు 24 (నమస్తే ఉదయం) : వీరనారి చాకలి ఐలమ్మ జయంతోత్సవాల నిర్వహణ రాష్ట్ర కమిటీ కో చైర్మన్ గా రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ కు చెందిన రజక సంఘం నాయకుడు పెండ్యాల శ్రీధర్ నియమితులైనారు. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సం క్షేమ శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పెండ్యాల శ్రీధర్ మాట్లాడుతూ, ఈ నెల 26న రవీంధ్ర భారతి లో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం 20 మందితో కమిటీ ని ఏర్పాటు చేయడం అందులో తనకు అవకాశం కల్పిం చడం సంతోషంగా ఉందన్నారు.

## ప్రాథమిక పాఠశాలల్లోని ప్రీ ప్రైమరీ విభాగంలో బోధకులు, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం...



జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ,సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం): తెలంగాణ ప్రభుత్వం జిల్లాలోని 12 మండలాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించుటకు ప్రభుత్వం అనుమతించినందున పాఠశాలలో బోధకులుగా, ఆయాలుగా రెండు పోస్టులు మంజూరు చేసారని, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్ట్ కు కనీస అర్హతగా ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని, బాల్య విద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హతలు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, బోధనలో పూర్వ అనుభవం కలవారికి వితంతువులు కు ప్రత్యేక వెయిటేజ్ ఇవ్వబడుతుందన్నారు.ఆయా పోస్ట్ కు కనీస విద్యార్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత చెంది ఉండాలని, జిల్లాలోని సంబంధిత మండలానికి చెందిన గ్రామపంచాయతీ పరిధిలో నివాసం కలిగి స్థానికత పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థులు 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయో సడలింపు వర్తిస్తుందన్నారు. నియామకాలు పూర్తిగా తాత్కాలికమని గౌరవ వేతనంగా ప్రతి విద్యా సంవత్సరానికి 10 నెలలు మాత్రమే చెల్లించడం జరుగుతుందన్నారు. బోధకులకు 8వేలు, ఆయా లకు 6వేలు గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందని ఈనెల 24వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి దరఖాస్తులను అక్టోబర్ 4వ తేదీ వరకు స్వీకరిస్తారన్నారు.

## జవహర్ నగర్‌లో ఆటో డ్రైవర్ అదృశ్యం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జవహర్ నగర్) సెప్టెంబర్ 24 బుధవారం ( నమస్తే ఉదయం )ఆటో డ్రైవర్ అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇన్స్పెక్టర్ సైదయ్య తెల్పిన వివరాల ప్రకారం... జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బి. జె. ఆర్ నగర్ లోని వాటర్ సమీపాన శివకుమార్ (32) భార్య పిల్లలతో నివాసం ఉంటున్నాడు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నెల 22వ తేదీన సాయంత్రం 6 గంటలకు తన కుమారుని వైద్య పరీక్షల రిపోర్టును తీసుక వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. అతని ఆచూకీ కోసం భార్య శ్రీలత బంధువుల ఇండ్లను ఆశ్రయించిన శివకుమార్ ఆచూకీ లభించలేదు. అతని ఫోన్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అయినంది. ఈ మేరకు శ్రీలత జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



## గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం

మొదటి పేజీ తరువాయి...

ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా-టైపోయిందని, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్లంల్గ÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖుదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటు-ంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటు-ంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేశారు.

## తిరుమలలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

ధ్వజారోహణంతో ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ధ్వజస్తంభంపై గరుడ పతాకాన్ని ఎగురవేశారు. ధ్వజారోహణం అనంతరం శ్రీ మలయప్ప స్వామి వారు ఏడు తలల పెద్దశేష వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారు ప్రతిరోజూ ఉదయం, రాత్రి వేళల్లో వివిధ వాహనాలపై దర్శనమివ్వనున్నారు. గురువారం ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనంపై ఊరేగుతారు. ఈనెల 26న సింహ, ముత్యపు పందిరి వాహనాలపై, 27న కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలపై స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఎదురుచూసే ప్రధాన ఘట్టమైన గరుడ వాహన సేవ ఈనెల 28వ తేదీ సాయంత్రం జరగనుంది. అదే రోజు ఉదయం స్వామివారు మోహినీ అవతారంలో అభయమిస్తారు. 29న హనుమంత వాహనం, స్వర్ణరథం, గజ వాహనంపైనా, 30న సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలపైనా విహరిస్తారు. అక్టోబర్ 1న రథోత్సవం (పెద్దతేరు) , అక్టోబర్ 2న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో ఈ ఉత్సవాలు పరిసమాప్తం అవుతాయని అధికారులు తెలిపారు.

## టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట

మొదటి పేజీ తరువాయి...

ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు-చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేక పోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వ విద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు- జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## బిహార్ ఎన్నికలతో మోదీ అవినీతి పాలన ముగింపు

పాట్నా, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం)

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్‌పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు.

## జీఎస్టీ తగ్గింపుతో పేదలకు మేలు



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి లు



దుకాణదారులకు జీ ఎస్ టి తగ్గింపు పై అవగాహన కల్పిస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

బుద్వేల్, సెప్టెంబరు 24 (నమస్తే ఉదయం) : ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎంతో ఆలోచించి జీఎస్టీ పన్ను భారం తగ్గించి పేదలపై భారం పడకుండ చూసారని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మైలారేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాటేదాన్ లోని బీజేపీ కార్యాలయం ఆవరణలో ప్రధాని చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన దుకాణాలకు తిరుగుతు జీఎస్టీ తగ్గించిన విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీదర్, పి.మల్లేశ్ యాదవ్, జోగి రవి, ఎం.కొమురయ్య, రావుల బాస్కర్, సి.బుచ్చిరెడ్డి, పి.సంతుగౌడ్, అడికె జనార్ధన్, ఆడికె రాజు తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దులో ఎలాంటి అక్రమ రవాణాకు అవకాశం ఉండకూడదు

**జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు**



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం)ఫిర్యాదుదారుల నుండి వచ్చే పాజిటివ్ స్పందనే పోలీస్ పని తీరుకు నిదర్శనంగా నిలుస్తుందని ఆ దిశగా పోలీస్ అధికారులు, సిబ్బంది మరింత బాధ్యత తో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అధికారులకు, సిబ్బందికి సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ బుధవారం కేటి దొడ్డి పోలీసు స్టేషన్ ను సందర్శించి సిబ్బంది యూనిఫామ్ టర్న్ ఔట్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేటి దొడ్డి పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల మెంటేనేన్స్ ను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ.. కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/ కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలకు సంబంధించి, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పార్ట్స్ లు గా గుర్తించి, పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. కర్ణాటక సరిహద్దు పోలీస్ స్టేషన్ గా ఉన్నందున ఎలాంటి ఇల్లీగల్ రవాణా జరుగకుండా చెక్ పోస్ట్ ల దగ్గర పటిష్ట నిఘా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ కు సూచించారు. రిసీప్షన్ సిబ్బంది స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. విపీఓ అధికారులు, గ్రామాలపై పూర్తి అవగాహనా ఉండాలని, రౌడీ షిటర్స్, సస్పెక్ట్ ల పై నిఘా ఉంచాలని, మరియు గ్రామాలలో తిరుగుతూ ప్రజలతో మమేకం అవ్వాలని, తద్వారా గ్రామాలలో ఎలాంటి సమాచారం కావాల్లన్న ముందస్తుగా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామాలలో అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలిముద్రాలను చెక్ చేస్తూ.. పాత నేరస్తులను గుర్తించాలని అన్నారు. నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. ప్రజలే స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 - 5 పెండింగ్ లేకుండా చూడాలని, సిబ్బందికి వర్టికల్ వారీగా విధులను కేటాయించాలని ఎస్.హెచ్.ఓ కు సూచించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు, సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు, పని ప్రదేశాలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహానాల తనిఖీ నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహణదారులపై చర్యలు తీసుకోవాలని, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి సాఫ్ట్వేర్ అప్లికేషన్లు నేరాల అదుపునకు, జరిగిన నేరాలను ఛేదించడానికి ఉపయోగకరంగా ఉన్నాయని, అన్ని అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి సూచించడం జరిగింది, ఇప్పుడు నేర్చుకున్న పని మీ సర్వీస్ మొత్తం ఉపయోగపడుతుందన్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించినప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావొచ్చు అన్నారు. ఒకే చోట పని చేస్తున్నప్పుడు ఫ్రెండ్స్ లాగా కలిసి మెలసి ఉండాలని, పాజిటివ్ ఆలోచనలతో పని చెయ్యాలని అన్నారు. ప్రజలు పోలీస్ యూనిఫామ్ కు ఎంతో గౌరవం ఇస్తారో అంతే గౌరవం తో బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. విధులను, పర్సనల్ లైఫ్ ను బాలన్స్ చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు.జిల్లా ఎస్పీ వెంటా గద్వాల్ డి ఎస్పీ మొగిలయ్య, గద్వాల్ సీఐ టంగాటూరి శ్రీను, ఎస్సై శ్రీనివాసులు, సిబ్బంది ఉన్నారు.



## ఎన్టీఆర్ నగర్‌లోని దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా గణేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం)శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో దేవి నవరాత్రుల సందర్భంగా ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారి మండపాన్ని సీనియర్ నాయకులు మరేళ్ల శ్రీనివాస్, బోయ కిషన్, యాదగిరి తోపాటు జిల్లా గణేష్ నేత పాల్గొని అమ్మవారి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ దేవి నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు అమ్మవారి వివిధ రూపాలకు పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో కొలవడం ఈ పూజా కార్యక్రమంలో నేను పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని, లోకాలనేలే భవాని మాత కృప మన అందరిపైన ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సందీప్, నాగరాజు, మల్లేష్, సాయి, రాజు, శ్రీను, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాదేవి అమ్మవారిని తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో పూజించాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం)దుర్గామాత శరన్నవరాత్రి తొమ్మిది రోజులు ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పూజించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాళ్ళో భాగంగా కూకట్ పల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి ఆలయంలోమూడవరోజు శ్రీ గాయత్రీ దేవి పూజ, హెూమం అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు, మేకల సుదర్శన్, చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, తీగల కృష్ణారావు, అంకెనపల్లి రాము, చేరుకుల రాజు యాదవ్, అరిగే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు తొర్ర సత్యం సేవలు మరువలేనివి

**సిపిఐ జనగామ పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య**

**ఘనంగా తొర్ర సత్యం నాల్గవ వర్ధంతి వేడుకలు**



సిపిఐ నాయకుడు తొర్ర సత్యం 4 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

జనగామ, సెప్టెంబర్24(నమస్తే ఉదయం): సీపీఐ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ సహాయ కార్యదర్శి, ఏఐటీయూసీ జనగామ జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు తొర్ర సత్యం నాల్గవ వర్ధంతి వేడుకలు జనగామ పట్టణంలోని గ్రేయిన్ మార్కెట్ లో బుధవారం ఏఐటీయూసీ గుండేటి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు తొర్ర సత్యం సేవలు మరువలేనివి అన్నారు. హమాలి కార్మికుల హక్కులు కోసం అహర్నిశలు కృషి చేశారని, సీపీఐ పార్టీ ని జిల్లాలో బలోపేతం చేశారని, పట్టణం లో నిరుపేదలకు ఇండ్ల స్థలలు, ఇందిరమ్మ ఇండ్ల కోసం, కార్మికులు హక్కుల సాధన లో అలుపెరుగని పోరాటలు చేసిన యోధుడు అన్నారు. సీపీఐ పార్టీకి తొర్ర సత్యం సేవలు మారువలెవని అయన ఆశయాలను ముందుకు తీసుకుపివడమే మనము ఆయనకు అందించే ఘనమైనా నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు పాతురి సుగుణమ్మ, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి మోటే శ్రీశైలం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చామకూర యాకుబ్, బొడిగే వీరస్వామిటి సిద్ధులు, టి లలిత, తిరుమల, సురేశ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు గ్రూప్ వన్ విద్యార్థులకు శుభసూచకం: ఎమ్మెల్యే జిఎంఆర్

**గ్రూప్ వన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్**



కొత్తకోట, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం) హైకోర్టు తీర్పు గ్రూప్ వన్ విద్యార్థులకు శుభసూచకమని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 26 మంది లబ్ధిదారులకు దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... ఈరోజు వెలువడిన హైకోర్టు తీర్పు శుభ కష్టపడి చదివి గ్రూప్ వన్ సాధించిన విద్యార్థులకు సూచకమని, గ్రూప్ వన్ విద్యార్థులు అందరికీ త్వరలోనే పోస్టింగ్లు వస్తాయని వారికి శుభాకాంక్షలు తెలిపారు. కొంతమంది కుట్రపూరితంగా ప్రభుత్వాన్ని అభాస పాలు చేయాలని ఉద్దేశంతో గ్రూప్ వన్ విషయంలో కోర్టుకెక్కారని అట్టి విషయంలో కోర్టు ఇటీవల ఇచ్చిన సింగిల్ బెంచ్ తీర్పు పై డివిజన్ బెంచ్ స్టే ఇస్తూ వారి నియామకాలు చేపట్టాలని తీర్పు వచ్చినట్టుగా తెలుస్తుందని అన్నారు. ముఖ్యంగా కేటీఆర్ ఈ విషయంపై నోటికి వచ్చినట్టు ఏది పడితే అది మాట్లాడుతూ మూడు కోట్లకు ఒక పోస్టింగ్ అమ్ముకున్నట్టు అంటున్నారని గతంలో వారు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని ఈరోజు వారు మాట్లాడిన మాటలకు కోర్టు తీర్పు ఒక చెంపపెట్టు అని ఇకనైనా మీ ధోరణి మార్చుకోవాలని అన్నారు. ఇక్కడ ఉన్నది గతంలో మాదిరి అవినీతి ప్రభుత్వం కాదని ప్రజా ప్రభుత్వం అని అన్నారు.



ఆలయ నిర్మాణానికి విరాళ చెక్కు అందజేస్తున్న దాత, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి

## గద్వాల నల్లకుంట శివాలయం పునర్నిర్మాణంకై తన వంతు కృషి చేస్తా:

**బీజేపీ రాష్ట్ర నాయకులు,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి**

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంటలోని శివాలయం పునర్నిర్మాణం రాతి కట్టడం చెప్పడుతున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు,రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి విరాళం అందజేశారు. బుధవారం నిర్మాణం కోసం కొరకు విరాళాల సేకరణలో భాగంగా శివాలయం పునర్నిర్మాణ కమీటీ సభ్యుల కోరిక మేరకు బీజేపీ రాష్ట్ర నాయకులు,రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి...లి రాతి కప్పు పై బండల మీద సేఫ్టీ స్లప్ మొత్తం నిర్మాణం చేయిస్తానని స్లప్ కు అయ్యే ఖర్చు మొత్తం గురించి చందా రూ.2.51.116/- (రెండు లక్షల యాభై ఒక్క వేయి నూటా పదహారు రూపాయలు). చందా చెక్కును అందజేశారు. అయ్యపు రెడ్డి కుటుంబానికి ఆ మహా పరమశివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కోరుతూ నల్లకుంట శివాలయం నిర్మాణ కమీటీ సభ్యులు ఆకాంక్షించారు... విరాళాల సేకరణలో నల్లకుంట శివాలయం కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్,ఉపాధ్యక్షులు గుమ్మడం గోపాల్,వెంకట్ రాములు టీచర్,నల్లారెడ్డి, కోశాధికారి శాసనూరు నాగరాజు శెట్టి,కార్యదర్శి రాజు వాల్మీకి,బాలాజీ కటిక,మంగలి బుచ్చన్న తదితరులు ఉన్నారు...




## తెలంగాణ స్త్రీ సంఘటిత శక్తి బతుకమ్మ

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24( నమస్తే ఉదయం)గద్వాల్ లోని ప్రభుత్వ పీజీ సెంటర్ లో బుధవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచి విద్యార్థులు కళాశాల ఆవరణాన్ని అందంగా అలంకరించి తిరొక్క పూలను సేకరించి రంగురంగు పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో, కోలాటలతో ఘనంగా బతుకమ్మను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ సంస్కృతీ లో గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని, పూవ్వులనే దేవతలుగా చేసి పూజించే పండుగ అని కొనియాడారు. తెలంగాణాలో స్త్రీల సంఘటిత శక్తికి, సమైక్యతకు నిదర్శనం ఈ పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు బండరుపల్లి అరవింద్, డాక్టర్ గోపినాథ్ రాథోడ్, డాక్టర్ కె మహేందర్, శ్రీ వంగూరి గణేష్, డాక్టర్ రవి షరీన్, రఫీ, నవీన్ గౌడ్, నరేష్ రెడ్డి, డాక్టర్ జె తిరుపతయ్య, శ్రీనివాస్. లక్ష్మయ్య తదితరులతో పాటు బోధనేశ్వర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కొండపల్లి విద్యార్థిని గాయత్రి ఎంపిక



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం) రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు గద్వాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండపల్లి 9 వ తరగతి చదువుతున్న వి.కె గాయత్రి ఎంపికైనట్టు జిహెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు గాయత్రిని అభినందించారు.రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలు నిజామాబాద్ జిల్లా ముప్కాల్లో ఈ నెల 25 నుంచి 28 వరకు జరుగుతాయని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేంద్ర తెలిపారు.



మార్షల్ ఆర్ట్స్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

## సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "మార్షల్ ఆర్ట్స్" పోటీలు

**పోటీలను ప్రారంభించిన జనగామ ఎమ్మెల్యే పల్లా..**

**క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనే విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తారు: ఎమ్మెల్యే పల్లా**

**యువత గంజాయి బారిన పడకుండా సోషల్ వాయిస్ ఫౌండేషన్ ది కృషికి అభినందనలు.: ఆర్టిఏ మెంబర్ అభి గౌడ్**

జనగామ, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం): జిల్లా కేంద్రంలోని స్థానిక మినీ స్టేడియంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ అధ్యక్షులు మంగళంపల్లి రాజు అధ్యక్షతన బుధవారం మార్షల్ ఆర్ట్స్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మంది క్రీడాకారులు 4 అంశాలు (కరాటే, కుంగ్ ఫూ, బాక్సింగ్, తైక్వాండో) లలో పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ కార్యనిర్వహక డైరెక్టర్ సముద్రాల దేవి ప్రసాద్ సమన్వయం చేయగా, ఈ కార్యక్రమాన్ని జనగామ జిల్లా ఆర్టిఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అభి గౌడ్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో యువత గంజాయి బారిన పడకూడదని, ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు, ఈ సంస్థ క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా విద్యార్థులను మంచి లక్ష్యం దిశగా తీసుకెళుతుందని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని సోషల్ వాయిస్ ఫౌండేషన్ లాంటి సంస్థలు ముందుకు రావడం ద్వార యువత పెడదోవ పట్టకుండా కొంత మేరకు ఉపయోగపడుతుందని, యువత మత్తు పదార్థాలకు బానిస అయితే వారి భవిష్యత్తు పాడవడమే కాకుండా కుటుంబాలు కూడా రోడ్డున పడుతుంది కాబట్టి విద్యార్థులు , యువత జాగ్రత్తగా ఉండాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు సారయ్య,విక్రమ్,సంతోష్, అబ్బాస్, వినోద్, సోషల్ వాయిస్ ఫౌండేషన్ సభ్యులు బిట్ల చిన్న, నల్ల వినోద్, వెంపటి అజయ్, తుంగ కౌశిక్, సాగరిక, రుద్ర, అనూష, లలనా శ్రీ, శ్రీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ కాలనీలో వైభవంగా బతుకమ్మ సంబురాలు

గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం)తెలంగాణ సంస్కృతికి నిదర్శనమైన బతుకమ్మ పండుగ వేడుకలు గద్వాల్ లో ఘనంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం గద్వాల మున్సిపాలిటి పరిధిలోని భీంనగర్ కాలనీలో మహిళలు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. అమ్మాయిలు, మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటకు నృత్యం చేస్తూ సందడి చేశారు

# వ్యవసాయ అనుబంద రంగాలలో వస్తున్న నూతన ఆవిష్కరణల ద్వారా ఆయా రంగాలపై ఆదారపడి జీవిస్తున్న వారికి మేలు కలిగే విదంగా చూడాలి : డాక్టర్ రాకేశ్ కౌర్



బుద్వేల్, సెప్టెంబరు 24 (నమస్తే ఉదయం) : వ్యవసాయం, ఉద్యాన వనం, వ్యవసాయ యం త్రాలు, మత్స్య పరిశ్రమ, పశు సంవర్ధక రంగాలలో నూతన అవిష్కరణలు తీసుకువచ్చి అవి వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్న వారికి మేలు కలిగించే విదంగా చూడాల్సిన అవసరం ఉందని భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్ర సలహాదారు కార్యాలయానికి చెం దిన శాస్త్రవేత్త డాక్టర్ రాకేశ్ కౌర్ అభిప్రాయపడ్డారు. రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) లో బుదవారం భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్ర సలహాదారు కార్యాలయం. నార్మ్, రూరల్ టెక్నాలజీ యాక్షన్ గ్రూప్ కు ఎంపికైన 10 మంది అవిష్కర్తలతో జరిగిన స్టేక్ హెూల్డర్స్ కన్సల్టేటివ్ మీటింగ్ లో ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసం గించారు. నార్మ్ యాకింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ మాట్లాడుతూ, నార్మ్ ఎ ఐడియా ద్వారా చేపడుతున్న నూతన ఆవిష్కరణలు రైతుల జీవనోపాధి మార్పులో కీలక పాత్ర పోషించగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలలో వ్యవసాయ అనుబంధ రంగాలలో భారతదేశానిది అగ్ర స్థానం అన్నారు. స్టార్టప్ లు నూతన అవిష్కరణలు సరైన మార్గంలో వాటిపై అధారపడిన వారికి చేరితే జాతీయ ఆర్ధికాభివృద్ధిలో మరింత ముందంజలో భారత్ ఉ ంటుందన్నారు. నార్మ్ ఎ ఐడీయా హెడ్ డాక్టర్ సెంథిల్ వినాయగం మాట్లాడుతూ. నార్మ్ ఎ ఐడియా ద్వారా అనేక ఆవిష్కరణలు చేపడుతు గ్రామీణ, వ్యవసాయ రంగాలలో ప్రముఖ పాత్ర పోషించడం జరుగుతందన్నారు.



కె మోజెస్ పాల్



డిల్లీ లోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో తల్లి స్పందనా పాల్ తో మోజెస్ పాల్

## ఆస్ట్రేలియ సిడ్నీలో జరుగనున్న అండర్-14 క్రికెట్ టోర్నమెంట్‌కు మోజెస్ పాల్

బుద్వేల్, సెప్టెంబరు 24 (నమస్తే ఉదయం): సెప్టెంబరు 25 నుంచి అక్టోబరు 4వ తేదీ వరకు ఆస్ట్రేలియ సిడ్నీ లో ఆస్ట్రేలియ ఆడమ్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆండర్ - 14, అం డర్ - 16 క్రికెట్ టోర్నమెంట్స్, సెలక్షన్స్ లో పాల్గొనడానికి రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్పల్లి కి చెందిన కె. మోజెస్ పాల్ బుధవారం బయలుదేరి వెల్లాడు. నగరానికి చెందిన 30 మంది య వకులు మదనా నాల్ అకాడమీ తరపున డిల్లీ నుంచి బుధవారం ఆస్ట్రేలియ బయలు దేరి వెల్లారు. వారిలో ఉప్పర్పల్లికి చెందిన కె. సుందర్పాల్, కె.స్పందన ల కుమారుడు కె. మోజెస్ పాల్ అం డర్ - 14 క్రికెట్ టోర్నమెంట్, సెలక్షన్స్ లో పాల్గొననున్నారు. ఆస్ట్రేలియ సిడ్నీ లో జరుగుతున్న సెలక్షన్లలో రాణించిన వారిని తర్వాత ఇంగ్లాండ్ లో జరిగే క్రికెట్ సెలక్షన్స్ కు తీసుకువెళతారని, అక్కడ రాణించిన ముగ్గురికి ఇంగ్లాండ్ క్రికెట్ స్కూల్ లో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని మదన్లాల్ క్రికెట్ అకాడమి సభ్యులు తెలిపారు.



అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఎన్ ఐ పి హెచ్ ఎం ఉన్నదాతికారులు

## వ్యవసాయ వర్శిటీ, ఎన్ఐపీహెచ్ఎం ఆధ్వర్యంలో పీజీ డిప్లొమా ఇన్‌ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ కోర్సు

బుద్వేల్, సెప్టెంబరు 24 (నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ (ఎన్ఐపీహెచ్ఎం)లు బుధవారం కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. రెండు సం స్థలు సంయుక్తంగా ఒక ఏడాది కాలపరిమితి కలిగిన పీజీ డిప్లొమా ఇన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్ మె 0ట్ కోర్సును ప్రారంభించడానికి ఈ ఆవగాహన ఒప్పందం దోహదపడుతుంది. పంటల ఆరోగ్య యాజమాన్యంలో నైపుణ్యాభివృద్ధితో కూడిన అంశాలతో ఉపాధి అవకాశాలను కల్పించే విదంగా రూపొందించిన కోర్సును ప్రారంభిస్తున్నట్లు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, ఎన్ఎపీహెచ్ఎం డైరెక్టర్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ తెలిపారు. ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో ఇరు సంస్థల ఉన్నతాధికారులు డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్, డాక్టర్ కె బి ఈశ్వరీ, కుర్రా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్‌లో చేరిన బిజెపి శంషాబాద్ పట్టణ సీనియర్ నాయకులు కొలను ప్రదీప్ రెడ్డి

శంషాబాద్,సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం)శంషాబాద్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీకి బిగ్‌షాక్‌తగిలింది.మున్సిపాలిటీలో బీజేపీ సీనియర్ నాయకుడు కొలను ప్రదీప్ రెడ్డి అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.తెలంగాణ భవన్‌లో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.శంషాబాద్ ప్రాంతంలో ప్రదీప్ రెడ్డికి మంచి పేరు,ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణ పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు.కొలను ప్రదీప్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు, అభిమానులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు.

## తెలంగాణ రాష్ట్ర పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్

### రాజేంద్రనగర్, సైబర్ సిటీ సర్కిల్ ల కమిటీ ఏర్పాటు

శంషాబాద్, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ సైబర్ సిటీ, రాజేంద్రనగర్ సర్కిల్ కమిటీలను మంగళవారం ప్రకటించారు. శంషాబాద్ లోని మల్లిక గార్డెన్ ఈ జరిగిన సమావేశంలో సభాధ్యక్షు లు టి మనోరంజన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అతిథిగా సంఘం ప్రధాన కార్యదర్శి ఎం డి తదుద్దీన్ బాబా, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ రాజా, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఇంద్రసేనారెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎస్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్ గా సీనయ్య వ్యవహరించారు. రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షులుగా వి రమేష్ గౌడ్ సెక్రటరీగా షణ్ముఖ రెడ్డి, కోశాధికారిగా హాతి రామ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏ రమేష్, రాజేంద్రనగర్ డివిజన్ సెక్రటరీగా భరత్ రెడ్డి, కందుకూరు డివిజన్ సెక్రెటరీగా కె భార్గవ్, షాద్నగర్ డివిజన్ సెక్రెటరీగా కృష్ణ, సైబర్ సిటీ సర్కిల్ సంగం అధ్యక్షులుగా శివరామకృష్ణ, సెక్రటరీగా సిహెచ్ వేణుగోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సంతోష్ కోశాధికారిగా వెంకట్ నారాయణరెడ్డి ఎన్నికయ్యారు.




పొదుపు సంఘం సభ్యులకు దసరా బోనస్ చెక్కు అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

## పొదుపు సంఘం సభ్యులకు దసరా బోనస్ అందజేసిన పార్ధసారధి పొదుపు సంఘం

### 17 లక్షల రూపాయలు దసరా బోనస్ అందజేత

రాజేంద్రనగర్,సెప్టెంబర్24(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పద్మశాలిపురంలో గల పార్ధసారధి పొదుపు సంఘం సభ్యులకు దసరా బోనస్ అందజేసింది. మంగళవారం సంఘంలో ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం సైతం దసరా బోనస్ ను రూ.17 లక్షలు సభ్యులకు అందజేశారు.సంఘం స్థాపించి 37 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని నిర్వాహకులు వివరించారు.సంఘం మొత్తం టర్నోవర్ రూ.11 కోట్లుగా ఉందని సంఘం సభ్యులు వెల్లడించారు.



అమ్మ వారిని దర్శించుకున్న నాయకులు

## జి బాబురావు నివాసంలో దుర్గా మాత పూజలు

బుద్వేల్, సెప్టెంబరు 24(నమస్తే ఉదయం): దేవి శరన్నవరాత్రుల సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు జి బాబురావు వారి ఇంటి ముందు ప్రతిష్టించిన అమ్మవారి కి ప్రతి రోజు పూజలు చేస్తున్నారు. మూడవ రోజైన బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా అవతరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ స్థానిక పెద్దలు డి యాదగిరి, వై హర గోపాల్, దయాకర్, రఘు, కుమార్ రెడ్డి, జ్ఞానేశ్వర్, గణేష్ , రాజు, మరి అమ్మవారి మాల ధరించిన భక్తులు దర్శించుకొన్నారు

# దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం) దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం దసరా శరన్నవరాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ కాలనీ, సాయి చరణ్ కాలనీ లోని దుర్గామాత మండపాలను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని కార్పొరేటర్ చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఈ విజయ దశమి అందరికీ విజయాలు అందించాలని కోరుకుంటూ ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దుర్గామాత కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



మినాజుద్దీన్

## ఆస్తి కోసం చిన్నాన్నను హత్య చేసిన యువకుడు



మినాజుద్దీన్



మీనాజుద్దిన్ ను హత్య చేసిన అర్బాజ్

బుద్వేల్, సెప్టెంబరు 24 (నమస్తే ఉదయం) ఆస్తి కోసం స్వంత చిన్నాన్ననే హత్య చేశాడో యువకుడు. ఈ సంఘటన బుధవారం ఉదయం రాజేంద్రనగర్ లో జరిగింది. ఆరాంఘర్ నుం చి వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం మీదుగా గగన్ పహాడ్ వెళ్లే దారిలోని సర్వీస్ రోడ్డులో ఆ సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. కర్ణాటక కు చెం దిన మినాజుద్దీన్ (30) పాతబస్తీ బండ్లగూడ హఫీజ్ బాబానగర్ సీ బ్లాక్ లో కుటుంబంతో కలసి నివాసం ఉంటాడు. అతను పండ్లవ్యాపారం చేస్తు జీవనం సాగిస్తాడు. మిరాజుద్దీన్ అన్న కుటుంబం రాజేంద్రనగర్ సర్కిల్ ఎం ఎం పహడీలో నివాసం ఉంటుంది. మిరాజుద్దీన్ కుటు ంబానికి కర్ణాటక లో ఉన్న భూమి కి సంబందించిన ధృవపత్రాలను తీసుకుని బుధవారం ఉదయం ఎం ఎం పహడీలో నివాసం ఉండే అన్న ఇంటికి వచ్చాడు. ఆ తర్వాత ఇంటికి వెళతానని చెప్పగా అన్న కొడుకు అయిన అర్బాజ్ (26) చిన్నాన్న నేను ఇంటి దగ్గర విడిచిపెడతానని మినాజుద్దీన్ కు చెప్పాడు. తన స్నేహితుడు సులేమాన్ ను పిలిచి కారు తీశాడు. సులేమాన్ కారు నడుపుతుండగా, మిరాజుద్దీన్ డ్రైవర్ పక్క సీట్లో కూర్చుని ఉన్నాడు. వెనుకాల సీట్లో కూర్చున్న ఆర్బాజ్ ఆరాంఘర్ నుంచి కారును గగన పహడ్ వైపు పోనియ్యమని చెప్పి వ్యవసాయ విశ్వవిద్యాలయం సర్వీస్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుకాల నుంచి ముందు సీట్లో కూర్చుని ఉన్న మినాజుద్దీన్ ను కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం మృ తదేహాన్ని అక్కడే వదిలి పారిపోయాడు. సర్వీస్ రోడ్డు లో ఓ వ్యక్తి మృతదేహం ఉండటాన్ని చూసిన బాటసారులు పోలీసులకు సమాచారం అందించారు. రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో రెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహం వద్ద వేలిము ద్రలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉ స్మానియా మార్చురికి తరలించారు. మిరాజుద్దీన్ బందువు ఇమ్రాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### పోలీసుల అదుపులో నిందితుడు, అతనికి సహకరించిన మిత్రుడు

మినాజుద్దీన్ ను అతి దారుణంగా హత్య చేసిన అర్బాజ్ తో పాటు అతనికి కారు నడిపి సహకరించిన సులేమాన్ ను పోలీసులు అరెస్ట్ చేసారు .ఆస్తి కోసమే ఈ హత్య జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు.



టి ఆర్ వి ఈ కార్యవర్గం ప్రతినిధులు

## తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం డివిజన్, ఎం ఆర్ టి విభాగం ఎన్నికలు

### రాజేంద్రనగర్ డివిజన్ సంఘం అధ్యక్షులుగా శంకర్ రావు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం సర్కిల్, డివిజన్ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్, కంపెనీ సెక్రటరీ కరెంట్ రావ్, సరూర్నగర్ సర్కిల్ అధ్యక్షులు హరీష్, వికారాబాద్ అధ్యక్షులుగా రుక్మయ్య, వినయ్, సైబర్ సిటీ సర్కిల్ అధ్యక్షులు వేణుగోపాల్, మల్లేష్ ల నేతృత్వంలో ఎన్నికలు జరిగాయి. టి ఆర్ వి ఈ యూనియన్ సర్కిల్ అధ్యక్షులుగా బి రాజు, సెకరెటరీగా బి సురేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాము, అడిషనల్ సెక్రటరీగా అర్జున్, కోశాధికారి గా అర్జున్ రావు, ఉపాధ్యక్షులుగా రాకేష్, బిక్కు, డివిజన్ అధ్యక్షులుగా శంకర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్గా కుమార్, జనరల్ సెక్రటరీగా అర్జున్, వైస్ ప్రెసిడెంట్ గా అశోక్, వెంకట్ రాములు, వినోద్, కోశాధికారిగా జానకి రాములు, అడిషనల్ సెక్రటరీగా ఉదయ్ కుమార్, ఎమ్మార్పీ డివిజన్ విభాగం సంఘం అధ్యక్షులుగా రాము, సెక్రటరీగా సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్గా సరిత లను ఎన్నుకున్నారు.



## శ్రీ సిల్క్ ఇండియా నూతన బట్టల షాపును ప్రారంభించిన జనసేన నాయకులు ప్రేమ కుమార్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, కేబిహెచ్బి కాలనీ 1వ రోడ్డులో శ్రీ సిల్క్ నూతన బట్టల దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమానికి యాజమాన్యం రాజు, రవీంద్ర, మల్లికార్జున ఆహ్వానంమేరకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై బట్టల షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం దుకాణ యాజమాన్యం ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733